

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

10 శనివారం అక్టోబర్ 2026 పేజీలు: 3


# కే.వి.కే-గడ్డిపల్లిలో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై కిసాన్ మేళా



**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి :** మండల పరిధిలోని గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం లో ఆత్మ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కిసాన్ మేళాని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించి, వాటిలో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పరికరాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, వివిధ వ్యవసాయ ఉత్పాదకాలను పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, పంటల సాగులో నూతన పద్ధతులు, సుస్థిర వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల ప్రాముఖ్యత, ఉద్యాన పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకొని, దిగుబడులు పెంచుకొని, రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. కిసాన్ మేళాలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, రైతులకు అందిస్తున్న సేవలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. వివిధ వ్యవసాయ పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తలు పంటల సాగులో అనుసరించాల్సిన మెరుగైన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై ప్రత్యక్ష అవగాహన కల్పించాయి. రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించడంతో పాటు, రైతులు–శాస్త్రవేత్తల మధ్య సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి కిసాన్ మేళా వేదికగా నిలిచింది. శాస్త్రవేత్తల సూచనలను పొలాల్లో అమలు చేయడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డి. నరేష్, ఆత్మ డి.పి.డి. జి. నివేదిత, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ స్టేషన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సేవా నాయక్, టీఆర్వీకే శాస్త్రవేత్త డాక్టర్ కె. చంద్రశేఖర్, ఏఆర్ఎస్ కంపసాగర్ శాస్త్రవేత్త డాక్టర్ వి. శ్రీధర్, డ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డి. ఆదర్శ్, ఎం.ఎన్. సుగంధి, డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఎ. నరేష్, కవిత సి ఆర్ పి కేవీకే సిబ్బంది, బి. నాగేశ్వరరావు, బి. లింగయ్య, ఆత్మ ప్రతినిధులు, కోదాడ, హుజూర్నగర్, తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** సమాచార హక్కు చట్టం 2005 అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందింది. పారదర్శక పాలన, జవాబుదారీతనం, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలులో చూపిన పనితీరుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ సూర్యాపేట జిల్లాను 'ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా' గా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు–2026 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్, తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. పారదర్శక, జవాబుదారీ పాలనకు దక్కిన గుర్తింపు ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల సమాచార హక్కును పరిరక్షిస్తూ, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సమాచార హక్కు చట్టం కింద అందిన దరఖాస్తులకు నిర్ణీత గడువులో సమాచారం అందించడం, దరఖాస్తుల పరిష్కారాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చింది. జిల్లా యంత్రాంగం సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలు,



అధికారులు మరియు సిబ్బంది సమష్టి కృషి ఫలితంగా సూర్యాపేట జిల్లాకు ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది.

**జిల్లా కలెక్టర్‌కు అభినందనల వెల్లువ**

సమాచార హక్కు చట్టం అమలులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా సూర్యాపేట ఎంపిక కావడం పట్ల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, సీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీఓ పురుషోత్తమ్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు, వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్. అనిల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్, డీఎస్డీఓ వెంకట్ రెడ్డి, డీఐఈఓ సులోచన రాణి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ భారతి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి ప్రెస్ క్లబ్ కోదాడ అండ

- **అనారోగ్యంతో పనులకు దూరమైన షేక్ మన్నాన్‌కు నిత్యావసర సరుకుల పంపిణీ**
- **దాతలుగా కాసారపు కృష్ణ (చందు మొబైల్స్), ఎం.డీ. రహీమ్, షేక్ నూరుద్దీన్**

**కోదాడ – అక్టోబర్ 9 (సత్యనిష్ట)** కోదాడ పట్టణం ఆపద లో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వ మని చాటుతూ ప్రెస్ క్లబ్ కోదాడ సభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ జీవనోపాధికి దూరమైన ఓ నిరుపేద వ్యక్తి కి నిత్యావసర సరుకులు అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కోదాడ పట్టణం లోని నయానగర్ 15వ వార్డుకు చెందిన షేక్ మన్నాన్ కాళ్లకు గాయాలై, ఇన్ఫెక్షన్ కారణంగా



అనారోగ్యానికి గురయ్యారు. ఈ పరిస్థితుల్లో పనుల కు వెళ్ల లేక కుటుంబ పోషణ కు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన దీన స్థితిని తెలుసు కున్న ప్రెస్ క్లబ్ కోదాడ సభ్యులు స్పందించారు. తమ వంతు సహాయంగా నిత్యావసర సరుకులను అంద జేసి ఆయనకు అండగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమానికి కాసారపు కృష్ణ (చందు మొబైల్స్), ఎం.డీ. రహీమ్, షేక్ నూరుద్దీన్ నిత్యావసర సరుకుల ను అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి సహాయం చేసేందుకు ముందుకొచ్చిన దాతలకు ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం అంజి, గౌరవ సలహాదారు వీరాంజనేయులు, సభ్యులు బానాల అబ్రహాం, జగన్ మోహన్ రావు, షేక్ నూరుద్దీన్, ఉపేందర్, జి. మోహన్, ఏ. వెంకటేశ్వరులు, గోపీచంద్, ఎం.డీ. రహీమ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**మానవత్వమే లక్ష్యం.. సేవే మార్గం!**

ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తూ సమాజంలో మానవతా విలువలను పెంపొందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రెస్ క్లబ్ కోదాడ సభ్యులు తెలిపారు.

## స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కోదాడ-అక్టోబర్ 9, (సత్యనిష్ఠ)** పట్టణంలో జోనల్ ఇన్చార్జి స్నేహ లత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్నేహలత మాట్లాడు తూ బతుకమ్మ అంటే పూల జాతర అని అన్నారు. ప్రపంచంలోనే పువ్వులను దేవతగా కొలిచే సంప్రదాయం తెలంగాణకి పరిమితం అన్నారు. ఆడ పడుచులు తమ కష్ట సుఖాల ను పాటల రూపం లో తెలియ జేస్తూ ఆట పాట లతో జరుపు కునే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడు తూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియ జేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియ జేయడం పెద్దలుగా మన బాధ్యత అన్నారు. ఎంతో అవసరం అన్నారు. పండగ అంటే అందరూ కలిసి మెలిసి సంతోషంగా జరుపు కోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన ఆర్యవైశ్య సంఘం నిత్యాన్నదానం

- అన్నదానానికి దాతల సహకారం అభినందనీయం
- కోదాడ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



**కోదాడ-అక్టోబర్9(సత్యనిష్ఠ)** కోదాడ పట్టణంలో పితృ మహాలయ పక్షాల సందర్భంగా కోదాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. ఈనాటి కార్యక్రమానికి దాతలు, ఆర్య వైశ్య సంఘ ప్రతినిధులు అన్నప్రసాద వితరణను ప్రారంభిం చారు. అన్నదాన కార్యక్రమానికి దాతలుగా తమ పూర్వీకులు స్వర్గీయ చీదెళ్ల గురవయ్య, అనసూయమ్మ, ఉపేంద్ర లక్ష్మి, మామిడి శ్రీరామమూ ర్తిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడు తూ పితృ పక్షాల వేళ ఆకలితో ఉన్న వారికి, బాటసారులకు నిత్యాన్న దానం చేయడం పుణ్య ఫలాన్ని ఇస్తుందని, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేయడం సంతోష దాయక మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి పందిరి సత్య నారాయణ, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాస రావు, వెంపటి మధు సూదన్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్న కేశవరావు, ఓరుగంటి కిట్టు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హనుమంత రావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో

# ఆకట్టుకున్న ముందస్తు వేడుకలు

**కోదాడ – అక్టోబర్ 9 (సత్యనిష్ఠ)** కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండల కేంద్రంలో గల శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో బతుకమ్మ పండుగను శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. వివిధ ఆకృతుల్లో రంగు రంగుల పువ్వుల తో విద్యార్థులు ఉల్లాసంగా బతుకమ్మ లను పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపాల్ బుస సులోచన మాట్లాడు తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ బోనాలు గుర్తింపు తెచ్చాయని విద్యార్థులకు 9 రోజులు నిర్వహించే బతకమ్మ ప్రాసస్త్యాన్ని వివరించారు. విద్యార్థులు స్వయంగా 100కు పైగా బతుకమ్మలను పేర్చి సందడి చేశారు అనంతరం స్థానిక చౌదరి చెరువు లో బతుకమ్మ లను నిమజ్జనం



చేశారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, రజియా, భవాని, జ్యోతి, మల్లిక, విజయ, స్వప్న, నాగమణి, రాంబాబు, సైదులు, నాగరాజు, సిరాజ్ పాల్గొన్నారు.

## కొండూర్ పాఠశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్
- తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం బతుకమ్మ: ఎన్. శ్రీనివాసరావు

**మర్రిగూడ-సత్యనిష్ఠ :** మర్రిగూడ మండల పరిధిలోని ఎంపియుపిఎస్ కొండూర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఈరోజు అత్యంత వైభవంగా మరియు కోలాహలంగా నిర్వహించారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణ మంతా రంగురంగుల పూల పరిమళాలు, జానపద గేయాలు మరియు కోలాటాలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్సీతారాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై బతుక మ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు మరియు సర్పంచ్ సీతారాం నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతిరూప



మైన బతుకమ్మ పండుగ ప్రకృతిని, పువ్వులను మరియు నీటిని ప్రేమించే మన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. అశ్వయుజ శుద్ధ పాడ్యమి (మహాలయ అమావాస్య మరుసటి రోజు) నుండి ప్రారంభమై సద్దుల బతుకమ్మ (దుర్గాష్టమి) వరకు తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగు తాయని వివరించారు. ఇటువంటి వేడుకల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయా ల గొప్పతనాన్ని విద్యార్థులకు అందించడం అభినందనీయ మని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు టి. ఉమాదేవి గారు, ఎమ్. నిర్మల మరి యు విద్యార్థినుల తల్లిదం డ్రులు ఉత్సాహం గా పాల్గొని పేర్చిన బతుకమ్మలను పాఠశాల ఆవరణంలో ఉంచి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 16.న తుది జాబితా పేరు లేని అర్హులైన పౌరులు అలాగే అర్హత తేదీల ప్రకారం 18.సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకునే యువత నిరంతర ఓటర్ల జాబితా సవీకరణ ప్రక్రియలో భాగంగా ఫారం -6 సమర్పించి ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చని విఆర్ఓ వినోద్ తెలిపారు చిన్నమట్టపల్లి గ్రామంలో కారం శిరమయ్య గుంపులో ఇంటింటికి వెళ్లి 18.సంవత్సరాలు వుండి అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటర్ల జాబితాలో ఉండేలా సద్వినియోగం చేసుకోవాలని విఆర్ఓ వినోద్ కోరారు ఈ కార్యక్రమంలో విఆర్ఏ ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతలు

- **జిల్లా ఎస్పీ కె. నరసింహా**

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్):** సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నరసింహా ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణ తీరును పర్యవేక్షించి, విధుల పట్ల వారి అంకితభావాన్ని, సమస్యలను తెలుసుకున్నారు. పోలీస్ విధులపై సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు.బ్లూ కోట్స్, పెట్రో కార్, డయల్ 112 విధుల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది నిర్వహించే విధులు అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. విధులు నిర్వహించే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు, గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి బాధితులకు సత్వర న్యాయం అందించాలి పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను, వాటి దర్యాప్తు పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.



ప్రతి కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కేసులకు సంబంధించిన దస్త్రాలను, నేర అభియోగ పత్రాలను నిర్ణీత గడువులోగా న్యాయస్థానాలకు సమర్పించాలని సూచించారు. కోర్టులతో సమన్వయం పాటిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని, ఎలాంటి కేసులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. విధుల నిర్వహణలో నిరంతరం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ, క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికలపై నిఘా, ప్రజల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. దసరా, దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు రాబోయే దసరా పండుగ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు, ఉత్సవాలను జరుపుకునేలా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు దుర్గామాత మండపాల ఏర్పాటు వివరాలను ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మండపాల వివరాలు పోలీసులకు అందించినట్లయితే, ఆయా ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపడతారని తెలిపారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కీతవారిగూడెంలో పట్టపగలే కిరాణా దుకాణ దారుడికి ఫోన్‌పే మోసం

- **డబ్బులు రాలేదని అడిగేలోపే బైక్‌పై ఉడాయింపు**
- **సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసుల దర్యాప్తు**



**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్:** డిజిటల్ చెల్లింపులలో దుకాణ దారులకు అవగాహనా లేకపోవడంతో అమాయకమైన వ్యాపారులను మోసం చేసే కేటుగాళ్లు గ్రామీణ ప్రాంతాల్లోనూ పంజా విసురుతున్నారు. ఫోన్‌పే చేశామంటూ నమ్మించి రూ.9,000 విలువైన సిగరెట్లతో ఇద్దరు యువకులు ఉడాయించిన ఘటన గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో వెలుగుచూసింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. కీతవారిగూడెం ప్రధాన రహదారి పక్కన కిరాణా షాపు నిర్వహిస్తున్న మేళ్లచెరువు చంద్రశేఖర్ శనివారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు గుర్తుతెలియని యువకులు షాపు వద్దకు వచ్చారు. ఆ సమయంలో దుకాణంలో ఉన్న చంద్రశేఖర్ భార్య గౌతమిని ఖరీదైన సిగరెట్లు కావాలని అడిగారు. దీంతో ఆమె రూ.9,000 విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లను వారికి అందించారు. సరుకు చేతికి రాగానే ఆ యువకులు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించామని చెప్పారు. అయితే, తమ మొబైల్‌కు సందేశం రాలేదని, ఖాతాలో నగదు జమ కాలేదని గౌతమి వారిని నిలదీశారు. సాంకేతిక సమస్య వల్ల ఆలస్యమవుతోందని, మళ్లీ డబ్బులు పంపిస్తామని నమ్మించే ప్రయత్నం చేస్తూనే క్షణాల్లో బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యారు.సరుకు తీసుకెళ్లి మోసం చేయడంతో బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కష్టపడి వ్యాపారం చేసుకుంటున్న తమను మోసం చేసిన వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ప్రధాన రహదారిపై ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## నెహ్రూ గంజ్‌లో ప్లాస్టిక్ కవర్లపై దాడులు

- **రూ.5,000 జరిమానా**



**నల్గొండ-అక్టోబర్ 9( సత్య నిష్ఠ):** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నెహ్రూ గంజ్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై అధికారులు దాడులు నిర్వహించి, సుమారు 5 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని, రూ.5,000 జరిమానా విధించారు. అలాగే, రిలయన్స్ దుకాణం ఎదుట నిర్మాణ సామగ్రిని నిల్వ ఉంచినందుకు సంబంధిత యాజమాన్యానికి రూ.2,000 జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదని, దుకాణాల ఎదుట నిర్మాణ సామగ్రిని ఉంచి ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించరాదని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి: పర్యావరణ పరిరక్షణ, పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని మున్సిపల్ అధికారులు పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన నల్గొండ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ జి. శ్రీనివాస్, వార్డు అధికారులు, పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

- **రచ్చ రాములమ్మ**

**నల్లగొండ- అక్టోబర్ 9 (సత్యనిష్ఠ):** సంస్కార భారతి నల్లగొండ జిల్లా సమితి ఆధ్వర్యంలోలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(ఉమెన్స్ డిగ్రీ కాలేజ్) నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు లివైన్ టీవీ ఫౌండర్, యూట్యూ బ్ ఇన్ఫ్లుయెన్సర్ ,జాతీయవాది రచ్చ రాములమ్మ (రమ్యకృష్ణ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన పూల పండగ,మన తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించాలని,భారతీయ పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిరూపాలని అన్నారు. అదేవిధంగా సంస్కార భారతి ఆధ్వర్యంలో గత వారం నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి లిసంస్కార భారతి తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి జమల్పూర్ నిరంజన్ హాజరై మాట్లాడడం జరిగింది. వారు మాట్లాడుతూ సంస్కార భారతి గత 50 సంవత్సరాల పైచిలుకు చరిత్ర కలిగి దేశవ్యాప్తంగా కళలను,



ఆటలను,పాటలను,వివిధ రంగాల కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కళాకారులకు ఒక వేదికగా ఉంటుందని అన్నారు.ఇంత వైభవంగా,ఘనంగా బతుకమ్మ సంబరాలను,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస్ రాజు గారు, సంస్కార భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన శ్రీధర్, సామాజిక కార్యకర్త పొట్టిపాక నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ మంజుల ,బతుకమ్మ ఉత్సవాల కన్వీనర్ సునీత,కల్చరల్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ వీరన్న ,ప్రొ.దయానంద్,ప్రొ.వసంత ,ప్రొ.జ్యోత్స్న , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం చోరీ విషయంలో ఎస్సై చేతివాటం

- **చర్యలు తీసుకోవాలని ముప్పిడి మారయ్య ఎస్పీకి వినతి**



**నల్లగొండ-అక్టోబర్ 9 (సత్యనిష్ట):**నార్కట్ పల్లి పోలీసు చోరీ కేసులో ఎస్సై విష్ణు చేతి వాటం తుమ్మిది తులాల బంగారం మాయం కొంత డబ్బు మాయందొంగల ను పట్టుకో వలసినవారే దొంగతనం చేశారు అందుగురించి కేసులో బంగారం రికవరీ విషయంలో ప్రజలను మోసం చేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయవలసిందిగా కోరారు. నేను అనగా ముప్పిడి మారయ్య, తండ్రి ఎల్లయ్య, వయసు 68, కులం ఎస్సీ మాదిగ, వృత్తి తాపీ మేస్త్రీ, వ్యవసాయం, గ్రామం ఔరవాణి, మండలం నార్కట్ పల్లి, జిల్లా నల్గొండ నివాసిని. పోలీసు అధికారి అంటే ప్రజాసేవకులు. వారికి టౌన్ బాధ్యతలు అప్పగించి, నెలకు కనీసం రూ. 1,00,000 నుండి 1,50,000 వరకు జీతం ప్రభుత్వం ఇస్తుంది. అయినా కొందరు అధికారులు పై అధికారులకు లోబడి, ప్రలోభాలకు లొంగడం బాధాకరం. మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించి మిమ్మల్ని పెద్ద ఆఫీసర్ ను చేశారు. ఆరోజు వారు ఎంతో సంతోషపడి ఉంటారు. కానీ ఇలాంటి ఆరోపణలు వస్తే తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి వస్తుంది. ప్రపంచంలో ప్రజలు రోజుకు రూ. 500 లేదా రూ. 15,000 జీతంతో కూడా కష్టపడి భార్యా పిల్లలతో హాయిగా బతుకుతున్నారు. అలాంటిది దొంగలను పట్టుకోవాల్సిన వారే, దొంగతనానికి పాల్పడ్డారనే ఆరోపణలు రావడం దురదృష్టకరం. ప్రజలు న్యాయం కోసం ఎస్పీ గారి దగ్గరకు పోతే, ఎస్పీ గారు వెంటనే సంబంధిత ఎస్.ఐ కి ఫోన్ చేసి, ఎస్.ఐ చెప్పిందే విని "అడ్జస్ట్ అవ్వండి" అని చెప్పడం కూడా దురదృష్టకరం. ఎస్పీ గారు జిల్లాకు పెద్ద అధికారిగా ఉండి, "నీకు ఏం జరిగింది?" అని బాధితుడిని అడగకుండా ఉండటం, పోలీసులను అదుపులో పెట్టకపోవడం సరికాదు. కావున ఇప్పటికైనా ఇలాంటివి జరగకుండా, ప్రజల పక్షాన అన్యాయం జరగకుండా బాధ్యత తీసుకొని, ఈ బంగారం రికవరీ వివాదంపై నిష్పక్షపాత విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. అలాగే ఇంతకుముందు నార్కెట్పల్లి ఎస్ఐ అంతిరెడ్డి గారు ఎస్ఐ క్రాంతి కుమార్ గారు ఎస్సై విష్ణు.గారు నార్కెట్పల్లి ప్రజలకు దుర్వినియోగం చేశారు కానీ ఇప్పుడు వచ్చే ఎస్ఐ గారు అలా చేయకుండా ప్రజల పక్షాన ఉండి ఒక న్యాయబద్ధగా డ్యూటీ చేయాలని తమరిని కోరుకుంటున్నాను

ముప్పిడి మారయ్య,
సెల్: 9492186183
గ్రామం ఔరవాణి, నార్కట్ పల్లి మండలం.

### బీసీలకు జనాభా దామాషా ప్రకారం

# రిజర్వేషన్లు పెంచాలి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్-అక్టోబర్ 9 ( సత్య నిష్ట):** రాజ్యాంగాన్ని సవరించైనా బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ,దేశ జనాభాలో సగానికి పైన జనాభా కలిగిన బీసీలకు జనాభా నిష్పత్తి కి అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు రాజ్యాంగ స్ఫూర్తిలో అంతర్భాగమని పేర్కొన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే విద్య, ఉద్యోగ రాజకీయ ప్రాతినిధ్యంలో తగిన అవకాశాలు కల్పించాలన్నారు.ప్రస్తుత రిజర్వేషన్ పరిమితుల కారణంగా బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా అవకాశాలు కల్పించడంలో అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆయన అభిప్రాయ పడ్డారు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, బీసీల హక్కులు సాధించే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని జాజుల లింగం గౌడ్ స్పష్టం చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి, సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు భాస్కర్ నరసింహా చారి బండి గారి రాజు నరసింహ నాయక్ బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నల్గొండ-అక్టోబర్ 9(సత్య నిష్ట):** నల్గొండ నగరంలోని డీవీకే రోడ్డులో గల ప్రముఖ విద్యాసంస్థ ప్రేరణ కాన్సెప్ట్ స్కూల్లో బతుకమ్మ పండుగ సందర్భంగా శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల పూల బతుకమ్మలు, అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కోలాటాలు, భజన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ ఏ. విశ్వవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ జి. మమత, ఇన్‌చార్జ్ ఏ. శివలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ. విశ్వవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను భావితరాలకు చేరవేయడమే ఇటువంటి కార్యక్రమాల లక్ష్యమని తెలిపారు. జి. మమత మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకత, కళాత్మక ప్రతిభను వెలికితీయడంలో పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

# నారాయణ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**నల్లగొండ --అక్టోబర్ 9(సత్య నిష్ట):** నారాయణ స్కూల్ లో బతుకమ్మ పండుగను నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలో పాల్గొన్న ప్రిన్సిపాల్ దివ్య రెడ్డీ గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతిరూపమైన బతుకమ్మ పండుగ పూల పండుగగా అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ప్రకృతిని, పువ్వులను, నీటిని ప్రేమించే తెలంగాణ సంప్రదాయానికి ఇది నిలువెత్తు నిదర్శనం. అశ్వయుజ శుద్ధ పాడ్యమి (మహాలయ అమావాస్య మరుసటి రోజు) నుండి ప్రారంభమై సద్దుల బతుకమ్మ (దుర్గాష్టమి) వరకు తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఈ



వేడుకలో వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, ప్రవళిక, జ్యోతి మరియు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.